# భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి



భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 13 అక్టోబర్ 2026 పేజీలు : 8




# ఆదిలాబాద్ లో వైభవంగా బతుకమ్మ సంబురాలు

## ఆడీపాడిన జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్ర తీక అయిన బతుకమ్మ సంబురాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడు కలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల శుభా కాంక్షలు తెలిపారు. పూల ను దైవంగా భావించి పూ జించే అద్భుతమైన సంస్కృతి మన బతుకమ్మ పం డుగ సొంతమని, పట్టణాలు, గ్రామాల్లో ఈ వేడుకల ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నట్లు తెలిపారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ రాజర్షిషా

### తాగు, సాగు నీటి ఎద్దడిత లెత్తకుండా ముందస్తు ప్రణాళికలు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)** ఎల్ నినో వాతావరణం పరిస్థితులను అధిగమించేందుకు రైతులు అధైర్యపడ కుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, రైతులకు ప్రభు త్వం అండగా ఉంటుందనీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం, సంబంధిత అంశాలపై సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజు, ఉన్నతాధికారు లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరె న్స్ ద్వారా రైతులకు కీలక సూచనలు జారీ చేశారు.



# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు



# పండుగ పూట పస్తులేనా.. పెండింగ్ బిల్లులు, జీతాలు చెల్లించాలి!






బతుకమ్మ ఆడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన..
కలెక్టరేట్ ఎదుట ధర్నా

**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** పెండింగ్ బిల్లులు, జీతాలు వెంటనే చెల్లించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు బతుకమ్మ ఆడుతూ నిరసన చేపట్టారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ ఆందోళనలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ కలెక్టర్ రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని విమర్శించారు. ప్రతి నెలా రావాల్సిన జీతాలు, బిల్లులు సకాలంలో అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ వచ్చినా ప్రభుత్వం జీతాలు, బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. పండుగను కుటుంబంతో ఎలా జరుపుకోవాలని, పిల్లలకు ఏమి తినిపించాలని, నిత్యావసర సరుకులు ఎలా కొనుగోలు చేయాలని ప్రశ్నించారు. కార్మికుల కుటుంబాలను పస్తులుంచే పరిస్థితికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి మధ్యాహ్న భోజన కార్మికురాలికి నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు.మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాగం రాజారాం మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ఏ ప్రభుత్వం వాటిని పరిష్కరించలేదన్నారు. ప్రస్తుతం 60 ఏళ్లు దాటిన కార్మికులను తొలగిస్తామని చెప్పడం సరైంది కాదని పేర్కొన్నారు. రెండు దశాబ్దాల పాటు కార్మికుల సేవలను వినియోగించుకున్న ప్రభుత్వాలు ఇప్పుడు వయస్సు పేరుతో తొలగించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి కార్మికురాలికి రూ.2 లక్షల రిటైర్మెంట్ ప్రయోజనం కల్పించాలని, కోడిగుడ్లు, వంటగ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు బీమా, ఇతర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎం.డి. కరీమా, జిల్లా కార్యదర్శి ఎం.డి. రఫియా, జిల్లా కోశాధికారి సవిత, జిల్లా ఉపాధ్యక్షులు మధునమ్మ, రబియా, సహాయ కార్యదర్శులు రమాదేవి, సరిత, జ్యోతితో పాటు జిల్లాలోని పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ విద్యార్థిని మదీహా ఉఫాకు జిల్లా టాపర్ గా ఎంపిక

ఉర్దూ అకాడమీ హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం




**ఖానాపూర్ అక్టోబర్ 12( ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన విద్యార్థిని సయ్యద్ మదీహా ఉఫా 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా టాపర్ గా ఎంపికైంది ఈ మేరకు ఉర్దూ అకాడమీ జెడ్డా--హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మదీహా ఉఫాకు అవార్డు, ప్రశంసాపత్రం, మెడల్‌తో పాటు నగదు బహుమతిని అందజేసి సత్కరించారు. ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన ఆమె సాధించిన ఈ గుర్తింపు పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఖానాపూర్‌లోని మదీన మస్జిద్ అధ్యక్షులు, న్యాయవాది షబ్బీర్ పాషాతో పాటు పలువురు పుర ప్రముఖులు విద్యార్థిని తండ్రి సయ్యద్ ఆయుబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మదీహా ఉఫా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు

# పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు..

**వ్యాసరచన, షార్ట్‌ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు**

**అక్టోబర్ 21 నుంచి 31 వరకు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు..**

**యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకుని అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, వారి ప్రతిభ, త్యాగాలను ప్రజలకు వివరించనున్నారు. పోలీస్ సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు మొదటి విభాగంలో, ఎస్ఐ మరియు ఆపై స్థాయి అధికారులకు రెండో విభాగంలో పోటీలు ఉంటాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, పోలీసుల జీవితాల్లో సామాజిక మాధ్యమాల ప్రభావం, వాటి వినియోగాన్ని సద్వినియోగం చేసుకునే మార్గాలు, ప్రజల్లో గౌరవం, విశ్వాసం పొందేందుకు పోలీసులు చేపట్టాల్సిన చర్యలు, క్షేత్రస్థాయి పోలీసింగ్‌ను బలోపేతం చేయడం వంటి అంశాలపై వ్యాసాలు రాయాల్సి ఉంటుంది. ఈ పోటీలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో నిర్వహించ నుండగా, వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు నిర్వహించి యువత, విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయనున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబాలను అధికారులు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు లేదా ఫొటోలు ఉన్న ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయి, అంతకంటే పైస్థాయి అధికారులు గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు, పోలీసుల విధులు, ప్రతిభ, ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు షార్ట్‌ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు. పోటీల్లో పాల్గొనేవారు మూడు ఫొటోలు, మూడు నిమిషాలకు మించని నిడివి గల షార్ట్‌ఫిల్మ్‌ను సమర్పించాలి. ఫొటోలు 10x8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్‌ఫిల్మ్‌ను పూర్తి వివరాలతో పెన్‌డ్రైవ్‌లో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్‌ఫిల్మ్‌లు, ఫొటోలను రాష్ట్రస్థాయి పోటీలకు డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు. ఫొటోలు, షార్ట్‌ఫిల్మ్‌లను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అలాగే అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు ప్రజా ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలను తెలియజేసే పాటలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేయనున్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్మృతి పరేడ్, పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.



# సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీడబ్ల్యూయూ--ఏఐటీయూసీ) నాయకుల సూటి ప్రశ్నలు

**కోల్‌బెల్ట్ పర్యటనకు వస్తున్న కేటీఆర్‌కు నిలదీత!**

**సింగరేణిపై రాజకీయ జోక్యం ఎందుకు? సంస్థ స్వయం ప్రతిపత్తిపై పెత్తనం ఎందుకు?**

**గత ప్రభుత్వ హయాంలో రూ.26 వేల కోట్ల బకాయిలు.. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రూ.59 వేల కోట్లకు పైగా బకాయిలు!**

**కార్మికులకు బోనస్, లాభాల వాటా చెల్లించేందుకు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు?**



**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** కోల్‌బెల్ట్ పర్యటనకు వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీడబ్ల్యూయూ--ఏఐటీయూసీ) నాయకులు సూటి ప్రశ్నలు సంధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణిలో జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పిన తర్వాతే సంస్థ గురించి మాట్లాడాలని యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా లు డిమాండ్ చేశారు. రాజకీయ జోక్యం, ఆర్థిక అవకతవకలపై వచ్చిన ఆరోపణలకు స్పష్టత ఇవ్వకుండా సింగరేణి గురించి మాట్లాడటం సమంజసం కాదని అ న్నారు. దీపావళి బోనస్, లాభాల వాటా చెల్లించేందుకు కంపెనీ వద్ద తగినన్ని నిధులు లేకుండా పోయాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.26 వేల కోట్లు, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రూ.59 వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని, దీంతో సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెరిగి కార్మికులకు బోనస్, లాభాల వాటా చెల్లించేందుకు అధికారులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.టీబీజీకేఎస్ నాయకుల గురించి మాట్లాడేందుకు రామగుండం వస్తున్న కేటీఆర్.. ముందుగా కార్మికుల విశ్వాసం గురించి ఆలోచించాలని యూనియన్ నాయకులు సూచించారు. టీబీజీకేఎస్ నాయకత్వంపై కార్మికుల్లో నెలకొన్న అసంతృప్తికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉందన్నారు. నాయకుల వ్యవహారశైలిపై వచ్చిన విమర్శలు, కార్మికుల సమస్యల పరిష్కారంలో జరిగిన పరిణామాలపై వివరణ ఇవ్వకుండా అదే నాయకులను వెంటబెట్టుకొని సింగరేణి ప్రాంతంలో సభలు, సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. టీబీజీకేఎస్ నాయకుల అవినీతి వ్యవహారాల వల్లే బీఆర్ఎస్ 11 నియోజకవర్గాల్లో ఓటమి పాలైందని వారు ఆరోపించారు. కార్మికుల విశ్వాసమే నాయకుడికి అసలైన బలమని, ఆ విశ్వాసాన్ని కోల్పోయిన నాయకత్వాన్ని సమర్థిస్తూ ముందుకు సాగితే మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సింగరేణి భవిష్యత్తుకు అవసరమైన కొత్త బొగ్గు గనుల అభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని నాయకులు ప్రశ్నించారు. సింగరేణి వేలంలో పాల్గొనకుండా కోయగూడెం బ్లాక్‌ను అరబిందో కంపెనీకి, సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్ గనిని అవంతిక కంపెనీకి ఒకే టెండర్ ద్వారా కేటాయించారనే ఆరోపణలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న తాడిచర్ల--1 గనిని ఏఎంఆర్ కంపెనీకి ఎవరు, ఎందుకు అప్పగించారని ప్రశ్నించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే--1ఏ గనికి సంబంధించి ఒక సీమ్‌ను రూ.161 కోట్లకు విక్రయించారనే ఆరోపణలపైనా వివరణ ఇవ్వాలని కోరారు. సింగరేణి భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ కీలక అంశాలపై కేటీఆర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో మెడికల్ ఇన్వాలిడేషన్ విధానం గతం నుంచే అమల్లో ఉందని, కొత్తగూడెం కొమురయ్య నాయకత్వంలో వాలంటరీ రిటైర్మెంట్ పథకం కొనసాగిందని నాయకులు తెలిపారు. గతంలో 70 నుంచి 80 శాతం వరకు కార్మికులు మెడికల్ అన్‌ఫిట్ అయిన సందర్భాలు న్నాయని పేర్కొన్నారు. 2012లో టీబీజీకేఎస్ గెలిచిన తర్వాత, 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 2017 వరకు వారసత్వ ఉద్యోగాల విషయంలో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని విమర్శించారు. మెడికల్ బోర్డులో దళారీ వ్యవస్థ, అక్రమ వసూళ్ల ఆరోపణలు పెరగడంతో మూడేళ్ల పాటు బోర్డు లేకుండా చేసిన పరిస్థితి ఏర్పడిందని, ఆ సమయంలో సుమారు మూడు వేల మంది ఉద్యోగులు తీవ్ర ఆవేదనతో సింగరేణిని విడిచి వెళ్లారని ఆరోపించారు. 2017 ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, దసరాకు ఓటు వేస్తే దీపావళికి వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని అప్పటి నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అనంతరం విడుదల చేసిన సర్క్యులర్‌పై సతీష్ అనే నిరుద్యోగి కోర్టును ఆశ్రయించగా, ఆ సర్క్యులర్‌ను కోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఆ తర్వాత మెడికల్ ఇన్వాలిడేషన్ విధానం ద్వారా ఉద్యోగాలు కల్పించే ప్రక్రియ కొనసాగిందని వివరించారు.మెడికల్ బోర్డుల పేరుతో అక్రమ దందా జరిగిందనే ఆరోపణలు గత ప్రభుత్వ హయాంలోనే కాకుండా 2025 మార్చి వరకు కొనసాగాయని నాయకులు అ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైద్యులపై అవినీతి నిరోధక శాఖ కేసులు, అసెంబ్లీలో అక్రమాలపై ప్రస్తావనలతో బోర్డు ప్రక్రియలో భయానక వాతావరణం ఏర్పడిందని విమర్శించారు. మెడికల్ బోర్డులు నిలిచిపోవడంపై ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా సమ్మె నోటీసులో ఈ డిమాండ్‌ను చేర్చడంతో పాటు అనేక సందర్భాల్లో ఆందోళనలు నిర్వహించిందని తెలిపారు. ఈ పోరాటాల ఫలితంగా ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించేందుకు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం బోర్డులు నిర్వహిస్తున్నప్పటికీ తక్కువ శాతం మంది ఉద్యోగులే అన్‌ఫిట్ అవుతున్నారని, ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు నిర్దేశించిన 16 వ్యాధుల్లో ఏ ఒక్కటి సోకినా వైద్య నిబంధనల ప్రకారం మెడికల్ ఇన్వాలిడేషన్ అవకాశం కల్పించాలని, అర్హులైన ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ పోరాడుతోందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులు భూగర్భంలో గాలి, నీరు సరిగా లేని పరిస్థితుల్లో, విషవాయువులు, అధిక ఉష్ణోగ్రతల మధ్య ప్రాణాలకు తెగించి పనిచేస్తూ సంస్థకు సంపద సృష్టిస్తున్నారన్నారు. బొగ్గు గనుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న కఠినమైన పని పరిస్థితులను గుర్తించి వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. కార్మికుల కుటుంబాలకు భద్రత కల్పించడంలో భాగంగా అర్హులైన కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించాలనే డిమాండ్‌పై తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలకు సమాధానాలు చెప్పాలని, సంస్థ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీడబ్ల్యూయూ--ఏఐటీయూసీ) నాయకులు డిమాం డ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై కేటీఆర్ స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా లు డిమాండ్ చేశారు.

## 35 ఏళ్ల విశిష్ట సేవలకు వీడ్కోలు..

**హోంగార్డు వెంకటికి సీపీ సత్కారం**

**మంచిర్యాల,12 అక్టోబర్ (ప్రజా జ్యోతి):** పోలీస్ శాఖలో 35 సంవత్సరాల పాటు హోంగార్డుగా అంకితభావంతో విశిష్ట సేవలందించిన మంచిర్యాల సబ్‌యూనిట్‌కు చెందిన బి. వెంకటి (హెచ్‌జీ--1071) ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం మంచిర్యాల ఫింగర్‌ప్రింట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వెంకటి సేవలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. ఈ సందర్భంగా వెంకటికి పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు, శాఖకు సేవలందించిన వెంకటిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఆర్ఐ పెద్దన్న, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా హోంగార్డ్ ఇన్‌చార్జ్ ఏఆర్ఎస్ఐ బి. రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల లాభాల వాటా ఏది? హామీలతో కాలయాపన

**కార్మిక సంఘాల మౌనంపై విప్లవ కార్మిక సంఘాల ఆగ్రహం! కార్మికుల సమస్యలు పరిష్కరించలేని సంఘాలు చందాల కోసం పోరాటాలా? గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సమాధానం చెప్పాలి!**




**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి బొగ్గు గనుల్లో రక్తాన్ని చెమటగా మార్చి సంస్థ అభివృద్ధికి, లాభాల సాధనకు నిరంతరం కృషి చేస్తున్న కార్మికులకు రావాల్సిన లాభాల వాటా చెల్లింపులో జాప్యం ఎందుకు జరుగుతోందని విప్లవ కార్మిక సంఘాల నాయకులు సోమవారం ప్రశ్నించారు. కార్మికులకు న్యాయంగా దక్కాల్సిన లాభాల వాటాను సాధించేందుకు చిత్తశుద్ధితో పోరాడాల్సిన కార్మిక సంఘాలు అసలు సమస్యను పక్కదారి పట్టిస్తూ వివిధ పేర్లతో కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా కొనసాగుతున్న సంఘాలు కార్మికుల లాభాల వాటా విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనలో ముందుండాల్సిన సంఘాలు కీలకమైన సమస్యలపై మౌనం వహించడం కార్మిక వర్గాన్ని ఆందోళనకు గురిచేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో కార్మిక సంఘాల నాయకులు ముఖ్యమంత్రితో నేరుగా చర్చలు జరిపి కార్మికులకు రావాల్సిన లాభాల వాటాతో పాటు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి పరిష్కరించగల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించకుండా కేవలం ధర్నాలు, నిరసన కార్యక్రమాలతో కాలయాపన చేయడం వల్ల కార్మికులకు ఒరిగేదేమిటని నిలదీశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాల్సిన సంఘాలు, కార్మికుల నుంచి చందాలు వసూలు చేయడానికే పోరాటాల పేరుతో హడావుడి చేస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.. సంఘాలకు నిజంగా కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాజకీయ, సంఘ ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రభుత్వంతో చర్చలు జరిపి కార్మికుల హక్కులను సాధించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల వేతనాల నుంచి కార్మిక సంఘాల చందాల రూపంలో జరుగుతున్న కోతలపై సమీక్ష నిర్వహించి, వాటికి సంబంధించిన నిబంధనలు, కార్మికుల సమ్మతి, చట్టబద్ధతను స్పష్టం చేయాలని కోరారు. కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే సంఘాలు వారికి రావాల్సిన ప్రయోజనాలను సాధించడంలో విఫలమైతే వాటి జవాబుదారీతనాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు తమ నుంచి చందాలు వసూలు చేస్తున్న సంఘాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు రావాల్సిన లాభాల వాటా ఎక్కడ ఉందని, దానిని సాధించేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ముఖ్యమంత్రితో చర్చలు జరిపారా, యాజమాన్యంపై ఎలాంటి ఒత్తిడి తీసుకొచ్చారని సంఘాల నాయకులను నిలదీయాలని అన్నారు. కార్మికులకు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంఘాల నాయకులపై ఉందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల కష్టార్జితంతో సంస్థ లాభాలు ఆర్జిస్తున్నప్పుడు, ఆ లాభాల్లో కార్మికులకు న్యాయంగా దక్కాల్సిన వాటాను అందించే బాధ్యతను యాజమాన్యం, ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా చందాలు వసూలు చేస్తున్న విధానంపై సమీక్ష జరగాలని, కార్మికుల హక్కుల సాధనలో సంఘాలు జవాబుదారీగా వ్యవహరించాలని కోరారు. కార్మికుల హక్కులను సాధించలేని సంఘాలకు కార్మికులు ఎందుకు చందాలు చెల్లించాలనే ప్రశ్న ప్రస్తుతం సింగరేణి కార్మికుల ముందున్న ప్రధాన ప్రశ్నగా మారిందన్నారు. కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని, లాభాల వాటా అందేవరకు కార్మికుల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను వెంటనే చెల్లించాలని, చెల్లింపులో జాప్యానికి గల కారణాలను యాజమాన్యం, ప్రభుత్వం వెల్లడించాలని, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల చందాల కోతలపై నిబంధనల ప్రకారం సమీక్ష నిర్వహించి పారదర్శకత తీసుకురావాలని, ముఖ్యమంత్రితో చర్చలు జరిపి పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసినందున కార్మికుల నుంచి చందాల వసూలును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కొత్త బొగ్గు గనుల ఏర్పాటు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ప్రభుత్వం, యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి టీ. మణిరామ్ సింగ్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు అంబాల మహేందర్, శ్రామిక శక్తి గోదావరి కార్మిక సంఘం (ఏఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎం. పోచమల్లు, కాంట్రాక్ట్ వర్కర్స్ బెల్లంపల్లి జిల్లా నాయకుడు గజ్జ దుర్గయ్య (టీడీపీ) తదితరులు పాల్గొన్నారు.

## నైతం రాజు మృతి ఆదివాసీ ఉద్యమాలకు తీరని లోటు

**సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్**




**ఆసిఫాబాద్, అక్టోబరు 12 ప్రజా జ్యోతి** తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కొమురం భీం జిల్లా ఉపాధ్యక్షుడు నైతం రాజు మృతి ఆదివాసీ, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ అన్నారు. చిన్న వయసులోనే అనారోగ్యంతో ఆయన మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. 2017లో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో నిర్వహించిన నాలుగు వేల కిలోమీటర్ల మహాజన పాదయాత్రలో నైతం రాజు సభ్యుడిగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఆ పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని సామాజిక సమస్యలు, అణగారిన వర్గాల హక్కుల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన భాగస్వామ్యం ఉందన్నారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం నైతం రాజు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన మరణం ఉద్యమాలకు తీరని లోటని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని దుర్గం దినకర్ అన్నారు. ఈ సందర్భంగా నైతం రాజుకు నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎస్సై కి శాలువాతో సత్కరించారు....



**బెజ్జూర్ 12అక్టోబర్ (ప్రజా జ్యోతి ) :** బెజ్జూర్ ఎస్సై రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించిన సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారుర

## మూడు ముక్కలాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, మంచిర్యాల టౌన్ పోలీసుల సంయుక్త దాడి

**రూ.40,840 నగదు, 10 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..**

**10 మంది అరెస్ట్**





**మంచిర్యాల, 12, అక్టోబర్ (ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణం లోని ఏసీసీ కాలనీలో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా మూడు ముక్కలాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, మంచిర్యాల టౌన్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో రూ.40,840 నగదుతో పాటు 52 పేకముక్కలు, 10 సెల్‌ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు దీకొండ రమేష్, లక్ష్మణ్ రావు, మంచిర్యాల టౌన్ ఎస్ఐ శ్రావణ్‌తో పాటు సిబ్బంది ఈ సంయుక్త దాడిలో పాల్గొన్నారు. అక్రమంగా జూదం ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడ ఉన్న 10 మందిని పట్టుకుని, వారి వద్ద ఉన్న నగదు, పేకముక్కలు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు పట్టుకున్న వారిలో మంచిర్యాల గౌతమ్ నగర్‌కు చెందిన రియాజ్ తాలి (45), వికాస్ నగర్‌కు చెందిన కరుమూరి తిరుపతి (45), రామ్ నగర్‌కు చెందిన నడుపెల్లి మధుకర్ (57), వేంపల్లికి చెందిన మడను అభిలాష్ (33), మందమర్రి మండలం యాపల్ గ్రామానికి చెందిన అల్లం నరేష్ (45), మంచిర్యాల హైటెక్ సిటీకి చెందిన బింగి శేఖర్ (45), సాయినగర్‌కు చెందిన జీకే సలీం (50), ఎల్ఐసీ కాలనీకి చెందిన కొప్పుల మల్లేష్ (55), మందమర్రి మండలం యాపల్ గ్రామానికి చెందిన బండ శేఖర్ (56), వేంపల్లికి చెందిన మది నేని రాజేందర్ ఉన్నారని పోలీసులు వివరించారు. వీరందరినీ స్వాధీనం చేసుకున్న నగదు, పేకముక్కలు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలతో సహా తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు వివరించారు.

# ఎన్‌హెచ్--63 బాధిత రైతులకు న్యాయం చేయాలి

## గ్రీన్‌ఫీల్డ్ రద్దు చేసి బ్రౌన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించాలి

## బిజెపి సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు

**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** ఎన్‌హెచ్--63 రహదారి అలైన్‌మెంట్ మార్పుతో నష్టపోతున్న బాధిత రైతులకు న్యాయం చేయాలని, గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రతిపాదనను రద్దు చేసి, రైతులకు నష్టం కలగని బ్రౌన్‌ఫీల్డ్ విధానంలో రహదారిని నిర్మించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు తుల మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్--63 బాధిత రైతులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వానికి తెలియజేసేందుకు నిరసన దీక్ష చేపట్టాలని ప్రయత్నించగా పోలీసులు అనుమతులు నిరాకరించడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు, దీక్షలు చేపట్టడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. పోలీసులు కూడా రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ బాధిత ప్రజల హక్కులకు అవకాశం కల్పించాలని, మంచిర్యాల జిల్లాలో పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమని విమర్శించారు.రహదారి అలైన్‌మెంట్ మార్పునకు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రధాన బాధ్యుడని ఆరోపించిన తుల మధుసూదన్ రావు, రైతులకు జరిగిన నష్టాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీపై ఉందన్నారు. అయినప్పటికీ బాధిత రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ఢిల్లీలో ప్రజాస్వామ్య హక్కుల గురించి మాట్లాడే ఎంపీ గడ్డం వంశీ, మంచిర్యాల నియోజకవర్గంలో తన తండ్రి వివేక్ వెంకటస్వామి చేపట్టిన అలైన్‌మెంట్ మార్పుతో చిన్న, సన్నకారు రైతులు భూములు, జీవనాధారాన్ని కోల్పోతున్నారని ఆరోపించారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా అని ప్రశ్నిస్తూ, రైతులకు సమాధానం చెప్పడంతో పాటు క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.బ్రౌన్‌ఫీల్డ్ విధానంలో రహదారి నిర్మించే అవకాశం ఉన్నప్పటికీ, కొంతమంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం తెలంగాణ రైతులకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో పోరాడుతున్నామని చెప్పుకునే నాయకులు, అదే తెలంగాణలోని మంచిర్యాల రైతులకు అన్యాయం చేయడం సరికాదన్నారు. ఓట్ల చోరీ గురించి మాట్లాడే నాయకులు తమకు ఓట్లు వేసిన రైతుల జీవితాలు దెబ్బతింటున్న విషయంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.భూసేకరణ అధికారులు నిబంధనలు పాటించకుండా రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, పాత నోటీసులు ఇచ్చి భూసేకరణ చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామసభలు నిర్వహించకుండా భూసేకరణ ప్రక్రియ కొనసాగించడం ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా బ్రౌన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవకాశం ఉన్నందున, రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. రైతులకు నష్టం కలిగించే అలైన్‌మెంట్ వెనుక ఉన్న దళారుల పాత్రపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తక్షణమే సర్వేలు, భూసేకరణ ప్రక్రియను నిలిపివేసి, గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రతిపాదనను రద్దు చేసి, బ్రౌన్‌ఫీల్డ్ విధానంలో రహదారిని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే బాధిత రైతుల కుటుంబాలతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద




పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ, రికార్డులు తేవడం ద్వారా జీవనోపాధి పొందుతున్న తమలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను కోల్పోయే పరిస్థితి నుంచి కాపాడాలని, గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రతిపాదనను రద్దు చేసి ఎవరికీ నష్టం కలగని బ్రౌన్‌ఫీల్డ్ విధానంలో రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులకు నష్టం కలిగిస్తూ, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం బైపాస్ రహదారి పేరుతో అలైన్‌మెంట్‌లు మార్చడం ఏమిటని మంత్రి వివేక్ వెంకటస్వామిని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతులపై కుట్రలు, కుతంత్రాలకు పాల్పడకుండా వారి పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నాలో బీజేపీ నాయకుడు తుల మధుసూదన్ రావుతో పాటు రైతులు లెగిశెట్టి రాజమౌళి, సామాజికవేత్త కొండయ్య, బొలిశెట్టి తిరుపతి, చల్ల వెంకటేశం, ఉస్మాన్ పాషా, సాంబార్ అశోక్, కస్తూరి మల్లేష్, పరమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల అభ్యర్థులకు గ్రంథాలయంలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి







**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయంలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. గ్రంథాలయంలో వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి, మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయంలోని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించిన ఆయన, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అభ్యర్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని, నిరంతరం సాధన చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, తమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాలి

## ప్రతి బ్యాంకు, ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు, అలారం సిస్టమ్ తప్పనిసరి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే బ్యాంకులు, ఏటీఎంల వద్ద జరిగే నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అ న్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ బ్యాంకుల అధికారులతో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సిపి భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో 109 బ్యాంకులు, 79 ఏటీఎం కేంద్రాలు, మంచిర్యాల జోన్‌లో 109 బ్యాంకులు, 89 ఏటీఎం కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి బ్యాంకు, ఏటీఎం వద్ద తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి ఏటీఎం కేంద్రంలో 24 గంటలూ సెక్యూరిటీ గార్డుతో పాటు నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహించిన భద్రతా తనిఖీల్లో కొన్ని బ్యాంకులు, ఏటీఎంలలో నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉండటం, మరికొన్ని చోట్ల సెక్యూరిటీ గార్డులు లేకపోవడం గుర్తించినట్లు తెలిపారు. బ్యాంకుల్లో దోపిడీలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సిబ్బంది ఎలా స్పందించాలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద డీఎఫ్ఎండీ (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్) ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ గార్డులకు హెచ్‌హెచ్ఎండీ (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సెక్యూరిటీ గార్డులను బ్యాంకులు లేదా భద్రతా సంస్థలు నియమించినప్పటికీ వారి పూర్తి వ్యక్తిగత వివరాలు, ఫొటోలతో సహా రికార్డులు బ్యాంకుల్లో భద్రపరచాలని సూచించారు. కొత్తగా లేదా తాత్కాలికంగా నియమితులైన సెక్యూరిటీ సిబ్బంది విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నేరగాళ్లు సీసీ కెమెరాలపై స్ప్రే చేసి వాటిని పనిచేయకుండా చేయడం, డీవీఆర్‌లను దొంగిలించడం లేదా ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడే అవకాశమున్నందున డీవీఆర్‌లను బయటకు కనిపించని సురక్షిత ప్రదేశంలో ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. బ్యాంకుల లోపల, బయట పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను సెక్యూరిటీ గార్డులు నిరంతరం గమనించాలని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించి దోపిడీలకు పాల్పడే ముఠాలను గుర్తించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఏటీఎంలలో నగదు నింపే సమయంలో స్థానిక పోలీసులకు ముందస్తు సమాచారం అందించాలని సీపీ ఆదేశించారు. తద్వారా బ్లూకోట్స్, పెట్రోలింగ్ వాహనాల సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతను మరింత పటిష్టం చేయవచ్చన్నారు. ప్రతి బ్యాంకు అధికారి, సిబ్బందికి తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారుల ఫోన్ నంబర్లు తెలిసి ఉండాలని, హెల్ప్‌లైన్, పోలీస్ స్టేషన్ సంప్రదింపు నంబర్లను బ్యాంకుల్లో స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో సెలవు రోజులు, తెల్లవారుజామున ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. బ్యాంకులను తెరిచే సమయంలో, మూసివేసే సమయంలో, భోజన విరామ సమయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద లేదా ప్రమాదకర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బ్యాంకు పని వేళల్లో సెక్యూరిటీ గార్డులు లోపల కూర్చోకుండా ప్రధాన ద్వారం వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పని వేళలు ముగిసిన తర్వాత బ్యాంకు తలుపులు పూర్తిగా మూసివేసిన అనంతరమే సిబ్బంది బయటకు వెళ్లాలని సూచించారు. బ్యాంకుల నుంచి నగదు లేదా బంగారం తీసుకుని వెళ్లే ఖాతాదారులను దుండగులు వెంబడించి దోపిడీ చేసే ప్రమాదం ఉన్నందున సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ తెలిపారు. బ్యాంకుల వెలుపల వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో సెక్యూరిటీ గార్డుల విధులను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. బ్యాంకులు, ఏటీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పోలీస్ శాఖ సూచించిన అన్ని ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, రామగుండం సీఐ కృష్ణ కుమార్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ ఎస్ఐలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

### పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి




**ఆసిఫాబాద్, అక్టోబరు 12ప్రజా జ్యోతి** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం చారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమాచారి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు రూ.10 వేల వేతనం అమలు చేయాలని, ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు, విద్యార్థుల మెనూ చార్జీలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, పాఠశాలలకు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫాంలతో పాటు ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా కార్మికుల ద్వారానే కొనసాగించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించ కపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పాగిడి మాయతో పాటు నాయకులు శ్యామల, పద్మ, విజయ, సుగుణ, సువర్ణ, కమల, పెంటక్క పాల్గొన్నారు.

## జనకాపూర్ 1వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం

### మురుగునీటి సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

### వార్డు అభివృద్ధికి కౌన్సిలర్ జాడి వినోద్ చొరవ



**ఆసిఫాబాద్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణం లోని జనకాపూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ చొరవతో డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. వార్డులో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతోపాటు మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే మురుగునీటి నిల్వ సమస్య తగ్గి, పరిసరాలు పరిశుభ్రంగా మారనున్నాయి. దీంతో స్థానికులకు ఇబ్బందులు తొలగనున్నాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ చొరవపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో 5వ విడత వాక్‌ఇన్ అడ్మిషన్లు

## అక్టోబర్ 13 నుంచి 15 వరకు ప్రవేశాలు.. పదో తరగతి ఉత్తీర్ణులైన యువతకు అవకాశం

## మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశ్వరరావు




**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐ), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో అక్టోబర్ 2026 సెషన్‌కు సంబంధించి ఐదో విడత వాక్‌ఇన్ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశ్వరరావు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, కనీసం 14 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. వాక్‌ఇన్ అడ్మిషన్లు పొందాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొదటి, రెండో, మూడో విడతల్లో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, నేరుగా వాక్‌ఇన్ అడ్మిషన్లకు హాజరై ఖాళీ సీట్ల కోసం ప్రయత్నించవచ్చని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో నేరుగా హాజరుకావచ్చని వివరించారు. ఖాళీ సీట్ల వివరాలను ప్రతిరోజూ ఉదయం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తారని, అభ్యర్థులకు కామన్ మెరిట్, దరఖాస్తు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని వివరించారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను స్కాన్ చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఒకసారి కోర్సు లేదా ట్రేడ్‌లో ప్రవేశం పొందిన తర్వాత మార్పు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. యువత నైపుణ్య శిక్షణ పొందడం ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు ఆత్మగౌరవంతో జీవించవచ్చని ప్రిన్సిపాల్ అ న్నారు. మంచిర్యాల ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత తేదీల్లో వాక్‌ఇన్ అడ్మిషన్లకు హాజరై తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశ్వరరావును సంప్రదించాలని తెలిపారు.

# భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్**



**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ భూముల్లోని అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులు, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, జీవో నంబర్ 59 మార్గదర్శకాల అమలు, గ్రామాల రీ-సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ మెమోలు, నిర్దేశిత నిబంధనలు, సంబంధిత చట్టాలు, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, అర్హమైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామాల రీ-సర్వే పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సర్వే బృందాలను ఏర్పాటు చేసి, సిబ్బందికి తగిన శిక్షణ అందించాలని తెలిపారు. నాయబ్ తహసీల్దార్ నుంచి జూనియర్ అసిస్టెంట్ వరకు సర్వే విధానం, పరికరాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ భూముల్లోని అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ భూ గరిష్ఠ పరిమితి (యూఎల్‌సీ), భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జీవో నంబర్ 59 మార్గదర్శకాలను అమలు చేస్తూ, దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు మాట్లాడుతూ, భూముల రీ-సర్వే, అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, జీవో నంబర్ 59 అమలుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, బి-సూపరింటెండెంట్ అతీష్, డి-సూపరింటెండెంట్ కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విజనరీ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్మాణమే లక్ష్యంలిపినుగు శ్రీకాంత్ రెడ్డి



**జన్నారం,అక్టోబర్12(ప్రజాజ్యోతి):** విద్యాసంస్థలు కేవలం వ్యవస్థాపకులు ఉన్నంతకాలమే కాకుండా తరతరాల పాటు తమ ఆశయాలు, విలువలతో కొనసాగాలనే లక్ష్యంతో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో నిర్వహించిన 'పరివర్తన్ – లీడర్‌షిప్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రోగ్రామ్' సోమవారం విజయవంతంగా ముగిసింది. జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో అక్టోబర్ 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి 20 మంది విద్యాసంస్థల అధినేతలు పాల్గొన్నారు. స్లేట్ గ్రూప్ చైర్మన్, స్కూల్ ఎంపవర్మెంట్ అండ్ అడ్వాన్స్మెంట్ నెట్ వర్క్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి రూపకల్పన చేసి శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవస్థాపకుడు లేకున్నా అదే ఆశయంతో నడిచేదే నిజమైన విజనరీ ఇన్‌స్టిట్యూషన్ అని పేర్కొన్నారు. సమస్యలను నాయకుడే పరిష్కరించే స్థితి నుంచి, నాయకుడి ప్రమేయం లేకుండానే పనిచేసే వ్యవస్థలను నిర్మించే స్థాయికి ఎదగాలని సూచించారు. టైమ్ టెల్లర్ వర్సెస్ క్లాక్ బిల్డర్, కోర్ ఐడియాలజీ, బిహెచ్ఏజీ, విజన్ ఫ్రేమ్‌వర్క్ తదితర అంశాలను వివరించారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో 80 మందికి, తాజాగా 20 మందికి శిక్షణ ఇవ్వడంతో 100 మంది నాయకులకు శిక్షణ పూర్తయిన మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. ఈ 100 మంది నేర్చుకున్న అంశాలను ఆచరిస్తే 100 పాఠశాలలు విజనరీ ఇన్‌స్టిట్యూషన్స్‌గా ఎదిగి వికసిత భారత్ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. విద్యాసంస్థల విజయాన్ని కేవలం ఫలితాలతో కాకుండా సమాజానికి అందించే విలువలతో కొలవాలని స్లేట్ గ్రూప్స్ ఆఫ్ చైర్మన్, స్కూల్ ఎంపవర్మెంట్ అండ్ అడ్వాన్స్మెంట్ నెట్ వర్క్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## లక్ష్మీనరసింహ స్వామి గిరి ప్రదక్షిణలో దండేపల్లి మండల వాసులు.



**దండేపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో సోమవారం దండేపల్లి మండలానికి చెందిన భక్తులు పాల్గొన్నారు. స్వామివారిపై అపారమైన భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని, గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందామని భక్తులు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనం, గిరి ప్రదక్షిణతో ఆ ప్రాంతమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది. దండేపల్లి మండల వాసులు భక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎడ్ల రాజన్న, ముత్తినేని బుచ్చన్న, మైదం రమేష్,గడ్డం శ్రీనివాస్,, బొప్పు సతీష్, తిరుపతి, కొట్టే సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు








**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ప్రజావాణిలో 47 దరఖాస్తులు స్వీకరణ..**

**వెట్టి చాకిరీ నిర్మూలనకు 'స్వేచ్ఛా రథం' ప్రారంభం**

**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** "ప్రజావాణి" కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌లతో కలిసి సోమవారం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై మొత్తం 47 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. మంచిర్యాల పట్టణంలోని ఆర్కా బేకరీలో పనిచేస్తున్న ఉద్యోగులు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. కాసిపేట మండలం కొత్తహరిపేట గ్రామానికి చెందిన భానోత్ దేశాయ్ తన భూమి నిషేధిత జాబితాలో చూపిస్తున్నారని, దానిని సవరించాలని కోరారు. కోటపల్లి మండలం మల్లంపేట గ్రామానికి చెందిన కొండ్ర సుదర్శన్ గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేమనపల్లి మండలం సంపుటం గ్రామానికి చెందిన కుబిడే వెంకటేశం రైతులతో కలిసి నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించి పంటల సాగుకు నీరందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.చెన్నూర్ మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఆతుకూరి సుప్రజ చెన్నూర్‌లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉపాధి కల్పించాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన అబ్దుల్ సత్తార్ ఓవర్‌బ్రిడ్జి సమీపంలోని పోచమ్మ చెరువు నుంచి వచ్చే వరద కాలువకు సంబంధించి జరిగిన భూ ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం జిల్లా ప్రతినిధి బోడెంకి చందు నెన్నెల మండలం కోనంపేటలో ఆదివాసీల సాగు భూములపై జరుగుతున్న దౌర్జన్యాలు, దాడులను అరికట్టి, పోడు సాగు చేసుకుంటున్న భూములను సంబంధిత రైతులకు ఇప్పించాలని కోరారు.భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన జయ్యారపు దుర్గ ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి జాబితాలో తన పేరు నమోదైనందున ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. నస్పూర్ సుందరయ్య కాలనీకి చెందిన లిక్కి శంకరయ్య తన కుమార్తెకు గిఫ్ట్ డీడ్ ద్వారా ఆస్తి బదిలీ చేశానని, ప్రస్తుతం తనకు జీవనాధారం లేకుండా పోయిందని, ఆ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. నస్పూర్ 37వ వార్డు ప్రగతినగర్‌కు చెందిన జె. కృష్ణారావు తమ ప్రాంతంలో సీసీ రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనకు 'స్వేచ్ఛా రథం' ప్రారంభం వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'స్వేచ్ఛా రథం' వాహనాన్ని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి క్రాంతి కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టి చాకిరీ, బలవంతపు శ్రమ వంటి దురాచారాలను నిర్మూలించి, కార్మికులకు న్యాయం జరిగేలా స్వేచ్ఛా రథం ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తామని తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాండెడ్ లేబర్ హెల్ప్‌లైన్ నంబర్ 080-6943434 గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు.ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, భూగర్భ గనులు, క్వారీయింగ్, వ్యవసాయ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మిక హక్కులపై అవగాహన కల్పించాలని తెలిపారు. వెట్టి చాకిరీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేకు ప్రతి మండలంలో రెండు బృందాలు

**22ఏ నిషేధిత భూముల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**




**ఆసిఫాబాద్, అక్టోబరు 12 ప్రజా జ్యోతి** భూముల రీ సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సర్వే, భూ రికార్డుల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై సమీక్షించారు. ప్రతి బృందంలో సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్‌ను నియమించాలని సూచించారు. సర్వే నిర్వహణ, ఆధునిక పరికరాల వినియోగంపై రెవెన్యూ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. డీజీపీఎస్, రోవర్ పరికరాల ద్వారా సర్వే చేపట్టాలని, 22ఏ నిషేధిత భూముల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతోపాటు జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ వినయ్ పాల్గొన్నారు. జిల్లాలో ప్రతి మండలానికి రెండు రీ సర్వే బృందాలను ఏర్పాటు చేశామని, రెవెన్యూ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 13 రోవర్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని, భూభారతి దరఖాస్తుల పరిశీలనతోపాటు 22ఏ భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## కార్మికుల లాభాల వాటా చెల్లించాలి




**రామకృష్ణాపూర్,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించి, లాభాల వాటా, బోనస్ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ డిమాండ్ చేశారు. ఈ నెల 13న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహించే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ సీహెచ్‌పీలో ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి సింగరేణికి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉండటంతో సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. కార్మికులకు అవసరమైన పనిముట్లు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సాధించుకున్న 24 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, సింగరేణిని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, ఫిట్ కమిటీ సభ్యులు సీతారామారావు, దొక్కు శ్రీనివాస్, అబ్బాస్, జంగం శ్రీను, శ్రీధర్ రావు, మండల శ్రీనివాస్, ఆవుల మల్లమ్మ, రజిత, వైష్ణవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా స్థాయిలో సాఫ్ట్ బాల్ పోటీలకి ఎంపికైన విద్యార్థిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం





## బిజెపి ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**తాండూర్ అక్టోబర్ 12 ప్రజాజ్యోతి** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు పులగం తిరుపతి ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో 40 మంది మహిళలకి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ విచ్చేసి మాట్లాడారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, మహిళల ఆత్మగౌరవకోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం అని అన్నారు.మహిళలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరంగా కృషి చేస్తున్నారని వారి నాయకత్వాన్ని మహిళలు బలపరచాలని కోరారు.ఈ సందర్భంగా తాండూరు మండలానికి చెందిన ఎండి బాబా షబానాల కూతురు సన అంజుమ్ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది.ఆల్ ఇండియా స్థాయిలో సాఫ్ట్ బాల్ పోటీలకి ఎంపికైన సందర్భంగా విద్యార్థిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్ ,యాంగర్ తుకారాం,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల కార్యదర్శి గాదె రాజేశం, ఆవుల చందు న్యాయవాదులు శ్యామరావు, దుర్గం రమేష్, నటేశ్వర్, సోషల్ మీడియా కన్వీనర్ కామెరా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిరసనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి )** ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే,, వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం పాల్గొన్నారు దేశంలో ఓటు హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే డిమాండ్‌తో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లా పోరాటానికి సంఘీభావంగా ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఢిల్లీ ఇతర ప్రజా ప్రతినిధులతో చేరుకొని బరాఖంబా టవర్స్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఓటర్ల హక్కులను కాపాడాలని, ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైతం ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి సంఘీభావం తెలిపారు.

# ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 12 ,( ప్రజాజ్యోతి )**నిర్మల్ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక వ్యవస్థల సన్నద్ధతను సమీక్షించారు.ఈవీఎం గోదాం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని సూచించారు.ఈ తనిఖీలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డీపీఆర్వో ఇ. విష్ణువర్ధన్, తహసీల్దార్ రాజు, అధికారులు స్వాతి, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుల పరిరక్షణకు ఢిల్లీలో గళమెత్తిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి**

**ఓటర్ల జాబితాలో పారదర్శకతకు డిమాండ్**




**చెన్నూర్ నియోజకవర్గం । అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)**

**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల రక్షణే లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు తమ సంఘీభావం ప్రకటించారు.

**ఓటర్ల జాబితాలో పారదర్శకత ఏదీ?**

అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపు ప్రక్రియలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**యువ ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

కొత్తగా ఓటు హక్కు పొందే యువతకు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నాయకులు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ నిష్పక్షపాతంగా జరగాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు.

**రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం**

ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణతో పాటు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**రామకృష్ణాపూర్,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. రామకృష్ణాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంతెన మల్లమ్మ, దాముక శిరీష, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, నాగుల రాజ్ కుమార్, బత్తుల శ్రీనివాస్, మంద స్రుజన, మేకల సురేందర్, బత్తుల వేణు, నక్క శ్రీనివాస్, బొద్దుల ప్రేమ్ సాగర్, దాముక రమేష్, కనుకుంట్ల కనకయ్య, కుదిరె రామస్వామి, జాలిగపు రాజేశ్వరి, దీప, అనూష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

## ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి..

## అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు





**ఆసిఫాబాద్, అక్టోబరు 12 (ప్రజా జ్యోతి** రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులు, నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా, పశుగ్రాసం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వాలని, అందుకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీరు, దాణా అందుబాటులో ఉంచాలని, విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జనకాపూర్ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు నీటి లభ్యతను బట్టి పంటలను ఎంచుకోవాలని సూచించారు. వీబీ–జీ రామ్ జీ పథకం ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదర్శ రైతు ప్రశాంత్ రాంమోహన్ ఆరుతడి పంటల సాగుతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, రైతులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కొక్కిరాల సురేఖ






**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖను దుర్గా యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### గ్రామాభివృద్ధిలో ఉప సర్పంచ్ పవన్ ప్రత్యేక చొరవ



**ఆసిఫాబాద్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చొరవ చూపుతూ మోతుగూడ గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచ్ పవన్ కృషి చేస్తున్నారు. గ్రామస్థుల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత చర్యలు తీసుకునేలా కృషి చేస్తున్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తూ ప్రజలకు మెరుగైన వసతులు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, గ్రామస్థుల సమస్యలపై స్పందించడం ద్వారా గ్రామాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో మోతుగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉప సర్పంచ్ పవన్ కృషి చేస్తున్నారు.

## ఎల్ నినో ప్రభావ ఉపశమానికి ఆరుతడి పంటలు మేలు చేస్తాయి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 12 ,( ప్రజాజ్యోతి )**ఆరుతడి పంటల సాగుతో ఎల్ నినో ప్రభావానికి ఉపశమనం లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ఇతర ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులతో కలిసి అన్ని రైతు వేదికల ద్వారా కలెక్టర్లు, అధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా తీవ్రంగా ఉందని, రైతులంతా తక్కువ నీటితో, స్వల్ప కాలంలో పండే పంటలను మాత్రమే సాగు చేయాలని అన్నారు. వర్ష భావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని, దిగుబడులు పూర్తిగా తగ్గాయని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులు నూనె గింజలు, పప్పు దినుసులు సాగు చేయాలని సూచించారు. నూనె గింజల్లో వేరుశనగ, పొద్దుతిరుగుడు, కుసుములు, నువ్వుల పంటలతో పాటు, పప్పు దినుసుల్లో పెసర్లు, మినుములు, శనగలు, కందుల రకాలు సాగు చేయాలని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు కూడా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఇటువంటి పంటలను పండిస్తే భూసారం కూడా పెరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు అందరూ కలిసికట్టుగా ఎల్ నినో ముప్పును ఎదుర్కోవాలని చెప్పారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ విబిజి రామ్ జీ పథకం కింద పని పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగం కూడా గత ఏడాదితో పోలిస్తే పెద్ద ఎత్తున పెరిగిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని అన్నారు. తదనుగుణంగా రైతులు, అధికారుల సూచనల మేరకు తమ పంట సాగు ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అధికారులంతా రైతులను కలుస్తూ వాతావరణ పరిస్థితులు, పంట సాగు వివరాలు వెల్లడించి, ఆరుతడి పంటల సాగువైపు వారిని ప్రోత్సహించాలన్నారు. వాస్తవ పరిస్థితులని వారికి వివరించాలని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ రైతు వేదిక నుంచి ఈ రైతునేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వల్ప కాలంలో, తక్కువ తడులతో పండే పంటలు పండించేందుకు ముందుకు రావాలన్నారు. పప్పు దినుసులు, నూనె గింజల పంటలు పండించడం వల్ల రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోకుండా ఉంటారని పేర్కొన్నారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ విబిజి రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు అధికారుల సేవలు వినియోగించుకోవాలని వివరించారు. ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు పండించాలని తెలిపారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రైతులు అధికారుల సూచనలు పాటిస్తే మేలు కలుగుతుందని వివరించారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో ఉద్యానవన పంటల అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపిడివో సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 12 ,( ప్రజాజ్యోతి )**ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను



సమీక్షించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు.ప్రజావాణిలో భాగంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభోత్సవం రవి కిరణ్ సోలార్ వరల్డ్ ఆఫీస్

**దిలావర్ పూర్ ,అక్టోబర్ 12,( ప్రజాజ్యోతి ).** రవి కిరణ్ సోలార్ వరల్డ్ ఆఫీస్ దిలావర్ పూర్ లో ఘనంగా ప్రారంభం కావడం జరిగింది పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీం కింద దేశవ్యాప్తంగా సౌర గృహ రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెళ్లు) అమర్చడం జరుగుతుంది . సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించేందుకు సొలర్ ను అమర్చుకుంటార నీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోలార్ ఏర్పాటు చేసు కొనే వారు ఇంటి పైకప్పుపై నీడ పడని తగినంత స్థలం మరియు విద్యుత్ గ్రిడ్ కనెక్షన్ ఉండాలన్నారు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచే దిశగా పీఎం సోలార్ ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. సౌర విద్యుత్ ద్వారా విద్యుత్ అవసరాలను కొంతవరకు తీర్చుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు.భారతదేశంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీమ్ కింద దేశవ్యాప్తంగా సౌర గృహ రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెళ్లు) అమర్చిన కుటుంబాల సంఖ్య 50 లక్షల మార్కును దాటింది. దీని ద్వారా దేశంలో మొత్తం రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం



సుమారు 14.8 గిగావాట్లకు చేరింది అన్నారు. సోలార్ పెట్టుకోవడానికి వెండర్‌ను ఎంచుకుని ఇన్‌స్టాలేషన్ చేయించ్చుకోవాలి ఇన్‌స్టాలేషన్ పూర్తయిన తర్వాత నెట్ మీటర్‌ను ఏర్పాటు చేస్తారు దీని ద్వారా మీరు వాడగా మిగిలిన అదనపు విద్యుత్ గ్రిడ్‌కు బదిలీ అవుతుంది మరియు మీకు బిల్లులో క్రెడిట్స్ వస్తాయి. అని తెలిపారు.. మరియు సబ్సిడీ జమ అవుతున్నది అధికారులు తనిఖీ చేసిన తర్వాత నేరుగా సబ్సిడీ డబ్బులు మీ బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంధన్నారు

# అక్టోబర్ 29న ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం

## ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ఆహ్వానం

**ఆసిఫాబాద్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్షాభూమిలో అక్టోబర్ 29న నిర్వహించనున్న అశోక ధమ్మచక్ర పరివర్తన దినోత్సవానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మిని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ధమ్మచక్ర పరివర్తన దినోత్సవ ప్రాముఖ్యతతో పాటు వేడుకల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆమెకు వివరించారు. జిల్లాలో ధమ్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లాలోని ధమ్మ బాంధవులు, బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు, అంబేద్కర్‌వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెంటర్ కమిటీ అధ్యక్షుడు



మసాదే ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రశాంత్, కోశాధికారి దుర్గం అనిల్, కౌన్సిలర్ జాడే వినోద్, ఉపాధ్యక్షులు చంద్రీ చంద్రయ్య, విలాస్ కోబ్రగడె, చలూర్కర్ వామన్, లుంబిని దీక్షాభూమి ప్రధాన కార్యదర్శి వైరగడె రాజకుమార్, సహాయ కార్యదర్శి జాడే సంతోష్, చునర్కర్ రాజకుమార్, ప్రచార కార్యదర్శి వైరగడె లోహాజీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ కార్యదర్శి వికాస్‌కు సన్మానం



**ఆసిఫాబాద్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శి వికాస్‌ను గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండి గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు చెన్నవేణి రాజేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు చెన్నవేణి మల్లేష్ యాదవ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు దాన్పెల్లి గణపతి, యాదవ సంఘం సభ్యులు దానవేని రమేష్ యాదవ్, చెన్నవేణి పెంటు యాదవ్, దానవేని వెంకటేష్ యాదవ్, జిట్టవేణి సాయి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుల పరిరక్షణకు ఢిల్లీలో తెలంగాణ నేతల గళం

## నిరసనలో పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్య పరిరక్షణ, పౌరుల ఓటు హక్కుల రక్షణ లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి వారు ఓటు హక్కుల పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో పారదర్శకతను నిర్ధారించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఓటు అనేది కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని అన్నారు.దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత పాత్ర కీలకమని, కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకునే యువతకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని నాయకులు కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపుల విషయంలో నిబంధనలను పారదర్శకంగా అమలు చేయాలని, ప్రతి అర్హుడికి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు అత్యంత కీలకమని, ఆ తీర్పును ప్రభావితం చేసే విధంగా ఓటు హక్కులకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదని నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజల గొంతుకగా నిలుస్తూ ఓటు హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, అప్పుడే ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం మరింత బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమని, ఈ దిశగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించిన ఎస్ఐ రమేష్

**బెజ్జూర్ 12అక్టోబర్ (ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో ని బారెగూడ గ్రామంలో ఎస్ఐ రమేష్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా గ్రామ ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

**దుర్గామాత ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి:**

రానున్న దుర్గామాత ఉత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అవసరమైన అనుమతులు తీసుకోవాలని, ఊరేగింపులు, డీజేలు, ఇతర కార్యక్రమాల విషయంలో పోలీసులకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

**గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:**

యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రమేష్ సూచించారు. గ్రామంలో ఎవరైనా అక్రమంగా గంజాయి, గుడుంబా విక్రయిస్తున్నట్లు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

**మహిళల భద్రతకు ప్రాధాన్యత:**




మహిళలు, బాలికల పట్ల ఎవరైనా వేధింపులకు పాల్పడితే సహించ కుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళల భద్రత, బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

**రోడ్డు భద్రతపై అవగాహన:**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని తెలిపారు.

**గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి:**

గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా, అక్రమ జూదం, కోడిపందాలు, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రమేష్ తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సహకరించాలని కోరారు. ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించినప్పుడే సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని ఎస్ఐ రమేష్ పేర్కొన్నారు.

# పోలీసుల పట్ల ప్రజలలో నమ్మకం పెంచేలా సమస్యల పరిష్కారం ఉండాలి

**పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ**

**స్వయంగా 29 ఫిర్యాదుల స్వీకరణ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు**

**సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** ప్రజా ఫిర్యాదుల పట్ల బా ధ్యతా యుతంగా వ్యవహరి స్తూ ఫిర్యాదులను త్వరితగ తిన పరిష్కరించి పోలీసుల పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించే లా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వ హించిన జిల్లా ఎస్పీ ప్రజల ఫిర్యాదులను నేరుగా స్వీక రించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 29 మంది ఫిర్యాదుదారులు నేరుగా తమ సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియ జేయగా, వెంటనే సంబంధిత పోలీసు అధికా రులకు ఫోన్ ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు సమస్యల ను విన్నవించిన వారిలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతులు, భూతగాదాలు, కొట్లాటల సమస్యలు తదితర సమ స్యలతో జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరి స్తూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సింహా గర్జనను విజయవంతం చేయాలి : టీబీజీకేఎస్ పిలుపు



**తాండూర్ అక్టోబర్ 12 ప్రజాజ్యోతి** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులకు సంక్షేమ పథకాలు, హక్కులు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సాధించామని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 14న గోదావరిఖనిలో జరగబోయే కేటీఆర్ సింహా గర్జన భారీ బహిరంగ సభకు బెల్లంపల్లి ఏరియా నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం తాండూర్ మండలంలోని ఏరియా వర్క్‌షాప్ లో పిట్ సెక్రటరీ గాజువేని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. సింగరేణి ఎన్నికల సమయంలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ కూటమి కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చి మాట నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల చిరకాల స్వప్నమైన 250 గజాల స్థలం, 20 లక్షల వడ్డీ లేని రుణంపై ఇన్కం టాక్స్ రద్దు చేస్తామని అలవికాని హామీలను ఇచ్చి కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు సంపతి, తిరుపతి, ఏరియా కార్యదర్శు లు మారిన వెంకటేశ్వర్లు, ఓరం కిరణ్, అసిస్టెంట్ కార్యదర్శి సురేష్, స్టోర్ పిట్ సెక్రెటరీ గణపతి, నాయకులు రమేష్, వైకుంఠం, సూరం వెంకన్న, కనకయ్య, వెంకటస్వామి, చంద్రయ్య మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 30 మంది అధికారులు గైర్హాజరు.. షోకాజ్ నోటీసులు

**సమాచారం లేకుండా గైర్హాజరైతే చర్యలు తప్పవు: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, అక్టోబరు 12 ప్రజా జ్యోతి** ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన 30 మంది జిల్లా అధికారులకు కలెక్టర్ కె.హరిత షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, సరైన సమాచారం లేకుండా గైర్హాజరైతే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అర్జీలను పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. ఈ ప్రజావాణిలో భూమి పట్టా మార్పిడిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని పలువురు వినతిపత్రాలు సమర్పించారు. కే ఫారం జారీ చేయాలని, బీఈడీ కళాశాల టీసీ ఇప్పించాలని, ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం కింద డెయిరీ ఫారం నిర్మాణానికి గ్రామపంచాయతీ నుంచి ఎన్‌వోసీ మంజూరు చేయాలని మరికొందరు అర్జీలు అందజేశారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచే ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేయండి

## ప్రజాసేతు వాట్సాప్ నంబర్, వెబ్‌సైట్ అందుబాటులోకి.. కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే ఇంటి నుంచే తమ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు ప్రజాసేతు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్‌తో కలిసి ఆమె ప్రజాసేతు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడం, సమయం, ప్రయాణ ఖర్చులను ఆదా చేయడం, ఫిర్యాదుల పరిష్కారాన్ని సులభతరం చేయడమే లక్ష్యమన్నారు. ప్రజలు వాట్సాప్ నంబర్ 7569986036 ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్థితిగతులను తెలుసుకునే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల్లో నివసించే వారికి, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ఈ సేవలు ఉపయోగపడతాయని చెప్పారు. ఫిర్యాదుల



స్వీకరణలో పారదర్శకతను పెంచడంతో పాటు, సమస్యల పరిష్కారంలో అధికారుల జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. జిల్లా ప్రజలు ప్రజాసేతు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తి, యువత మధ్య ఐక్యత పెంచడానికే క్రికెట్ పోటీలు

**-అంతర్జాతీయ వాసవిక్లబ్ ఉపాధ్యక్షులు....**

**- జిల్లా స్థాయి బాక్స్ క్రికెట్ పోటీల విజేత వాసవి యూత్ క్లబ్ ...**

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 12 ప్రజా జ్యోతి:** సమాజంలో నిరుపేదలకు అండగా నిలుస్తు అనేక సేవా కార్యక్రమాలలో ముందుకు వెళ్తున్న వాసవిక్లబ్స్ క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తు నేటి యువత మధ్య ఐక్యతను పెంచడానికి వాసవిక్లబ్స్ జిల్లావి 107 ఎ స్థాయి బాక్స్ క్రికెట్ పోటీలను మంచిర్యాల వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ముక్తా విశ్వాస్ సారధ్యంలో నిర్వహించినట్లు వాసవిక్లబ్స్ అంతర్జాతీయ సంస్థ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు సి0పురం రాజేశ్, ముక్త శ్రీనివాస్, కటుకు హరీషు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా క్యాతనపెల్లి మున్సిపాలిటీలో జెర్సీ 7 బాక్స్ క్రికెట్ స్టేడియంలో జిల్లా స్థాయి బాక్స్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి పదిన్నర గంటల వరకు హోరాహోరీగా జరిగిన మ్యాచ్లలో ఫైనల్కు చేరిన మధురం జట్టుపై వాసవి యూత్ క్లబ్ జట్టు 38 పరుగుల తేడాతో గెలుపొంది విజేతగా నిలిచింది. ఈ క్రికెట్ పోటీలను నిర్వాహక వాసవి యూత్ క్లబ్ అన్ని రకాల ఏర్పాట్లు చేయగా మంచిర్యాల వాసవిక్లబ్, వాసవి యూత్ క్లబ్, మధురం టీం, చిలువేరు టీం, సిఎస్కె జట్టు, సూర్య జట్లు పోటీ పడ్డాయి. జిల్లా బాక్స్ క్రికెట్ పోటీల విజేతగా మంచిర్యాల వాసవి యూత్ క్లబ్ జట్టు గెలుపొంది పది వేల రూపాయల బహుమతి ట్రోపిని చేజిక్కించుకోగా రెండవ స్థానంలో మధురం జట్టు 7500 రూపాయల పారితోషకం, రన్నర్ కప్ సాధించగా తృతీయ స్థానంలో చిలువేరు జట్టు నిలిచి 5000 రూపాయల పారితోషకం సెకండ్ రన్నర్ కప్ సాధించారు. మొదటి బహుమతికి దాత 59వ వార్డు కార్పోరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ, రెండవ బహుమతి దాత జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, మూడవ బహుమతి దాత 43వ డివిజన్ కార్పోరేటర్ చిలువేరు జ్యోతి శ్రీనివాస్లు అందజేశారు. ఫైనల్ మ్యాచ్లో ఉత్తమ బ్యాట్స్మెన్ గా తనుకు అరిత్, బౌలర్గా నాగిశెట్టి వర్సిత్, తనుకు




అర్షిత్, ప్లేయర్ఆఫ్ ది సిరిస్ తనుకు అరిత్లు కైవసం చేసుకున్నారు. టోర్నమెట్ బహుమతి ప్రధానోత్సవంలో వాసవిక్లబ్స్ అంతర్జాతీయ అధికారులు ముక్త శ్రీనివాస్, కటుకం హరీష్, ఆర్యవైశ్య సంఘం ఛైర్మన్ మాదంశెట్టి సత్యనారాయణ, రైసెమిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలువేరు వైకుంఠం, క్యాతన పెల్లి మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, క్యాబినెట్ సెక్రటరి సేవ కేశెట్టి వంశీకృష్ణ, కోశాధికారి కొంకుముట్టి వెంకటేశ్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అక్కెనపెల్లి రవీందర్, జిల్లా క్యాబినెట్ అధికారులు ఇరుకుల్ల శ్రీనివాస్, కాసం సతీష్, వుత్తూరి రమేష్, నాగిశెటిట జ్యోతి, రీజియన్ ఛైర్మన్ సిద్దంశెట్టి మధుశ్రీ, జోన్ ఛైర్మన్లు ఇరుకుల్ల సూర్యనారాయణ, పాత సాయిసూరజ్, పడకంటి శ్రీనివాస్, వాసవిక్లబ్స్ అధ్యక్షుడు వెనిశెట్టి రాఘవేంద్ర, పడకంటి రజితతో పాటు నిర్వాహక కమిటి సభ్యులు బొనగిరి ప్రసన్న, గండెశ్రీ అనీల్, కొండ కార్తీక్, బొనగిరి సాయి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్ఎఫ్ నూతన కమిటీలకు సన్మానం



**దండపల్లి,అక్టోబర్12(ప్రజాజ్యోతి):**ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్ఎఫ్ సంఘాల బలోపేతానికి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఆ సంఘాల సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల ఇన్చార్జులు, మండల అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దండపల్లి మండల నూతన అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ మాదిగతో పాటు ఇతర నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ... సంఘం ఆశయాలు, లక్ష్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో మండల స్థాయి నాయకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన వారు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, అణగారి న వర్గాల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ల అనుభవాలను మార్గదర్శకం గా తీసుకుని యువనాయకులు ముందుకు సాగాలన్నారు. నాయకుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం సంఘ పురోగతికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, నాయకులు మంత్రి మల్లేష్ మాదిగ, సుందిళ్ల మల్లేష్ మాదిగ, చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, సకినారం మల్లేష్, తగరపు సతీష్, బచ్చల అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## వెల్గనూరులో కరెంట్ స్తంభాల ఏర్పాటుకు భూమి పూజ



**దండేపల్లి, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):మంచిర్యాల** శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు వెల్గనూరు గ్రామ పంచాయతీ నుండి వైకుంఠ ధామం వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ స్తంభాల పనులకు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, అర్జీ పీఆరెస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, పిఎసీఎస్ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ బిల్లకూరి శంకరయ్య,స్థానిక సర్పంచ్ మానస తులసి మాజీ ఎంపీటీసీ కొంగల నవీన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామం నుండి వైకుంఠ ధామం వరకు నూతన కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సమస్య పరిష్కారమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్



**బాసర అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను ముధోల్ శాసనసభ్యులు రామారావు పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని బాసర రైల్వే స్టేషన్‌లో రైల్వే గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సదుపాయం అందుబాటులోకి వస్తే రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు సరుకు రవాణాలో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. బాసర రైల్వే స్టేషన్‌లో ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ, అవసరమైన గూడ్స్ సైడింగ్, సరుకుల లోడింగ్--అన్‌లోడింగ్ సదుపాయాల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్‌ను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ విన్నపంపై జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనపై సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించుకొని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజావాణి ఫిర్యాదులనుత్వ రితగతిన పరిష్కరించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం**




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్ర జల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి తదితర అంశాలపై కలెక్టరేట్ స్థాయిలో 42, మండల స్థాయిలో 47 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో స మస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్ణీత గడువులోగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించా రు.ఒకే సమస్యపై ప్రజలు పదేపదే ఫిర్యాదులు చేయా ల్సిన పరిస్థితి రాకుండా శా శ్వత పరిష్కారాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చాలని కలెక్టర్ స్పష్టం చేశా రు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చి త్రు, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికా రులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా విన్న మండల అధికారులు, రైతులు



**సోనాల, అక్టోబర్ 12 ( ప్రజాజ్యోతి ):**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని స్థానిక రైతు వేదిక కార్యాలయంలో మండల అధికారులు మరియు రైతులు ఎంతో ఆసక్తితో, శ్రద్ధగా తిలకించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ముఖ్యమంత్రి చేసిన కీలక ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా రైతుల సంక్షేమం, పంటల మద్దతు ధరలు, మరియు రాబోయే సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం గారు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ మల్లేష్, మండల అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు మాట్లాడుతూ, "ప్రభుత్వం అందిస్తున్న సలహాలు, సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధి దారులకు పట్టాలు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే

**బండాల నాగపూర్‌లో 130 కుటుంబాలకు సొంతింటి భ రోసా**

**పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం**

**బండల నాగపూర్ గ్రామాన్ని బంగారు నాగపూర్ చేసింది కేసీఆర్ ప్రభుత్వం**



**తాంసి, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)**పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి తాం సిమండలం బండల నాగ పూర్ గ్రామంలో 130 మంది లబ్ధిదారులకు బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ సోమవారం పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్ర భుత్వం ప్రారంభించిన కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో కేసీ ఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలనునిజం చేయాలనే గొప్ప ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల ని ర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో నిర్మించిన ఇళ్లు పేదకుటుంబాలకు ఆత్మగౌరవానికి ప్రతీకలు అని తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజల అభ్యున్నతే బీ ఆర్ఎస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.బండల నాగ పూర్ గ్రామంలోని 130 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందడం సంతోషకరమని, అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. అదేవిధంగా ఆనాడు పేదింటి బిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా అని ప్రారంభించిన క ళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, గ్రామ స్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మచారిని అవతారంలో బాసర అమ్మవారు




**బాసర అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మ వారి సన్నిధిలోని బాలలయంలో శారదయ్య నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు సోమవారం అమ్మవారు బ్రహ్మచారిణీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అవతారాల్లో రెండో అవతారం బ్రహ్మచారిణీ. గురువు వద్ద బ్రహ్మచర్యాశ్రమంలో తోటి విద్యార్థినులతో ఉండే అమ్మవారి అవతారం. నవదుర్గల్లో రెండో అవతారమైన బ్రహ్మచారిణీ దేవిని నవరాత్రుల్లో రెండవ రోజు పూజిస్తారు. తెల్లని చీర దాల్చి, కుడి చేతిలో జప మాల,ఎడమ చేతిలో కమండలం ధరించి ఉంటుంది బ్రహ్మచారిణీ దేవి. ఈమె నామస్మరణతో కర్మబంధాలు చెదిరిపోయి మోక్షం సంప్రాప్తిస్తుంది శివుణ్ణి పతిగా పొందేందుకు తపించిపోయిన రాజకన్య. ఈమెను ఆరాధిస్తే మనస్సుకు ఏకాగ్రత కలుగుతుంది.నైవేద్యం పులిహోర సమర్పించారు.

## సోనాలలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అధికారి ఉద్యోగ వివరణ కోరిన బి ఆర్ ఎస్ నాయకుడు



12/10/26

గౌరవనీయులైన సోనాల మండల తహసిల్దార్ గారికి
నమస్కరించి వ్రాయునది

అయ్యా,

ఉమ్మడి విన్నవించునది ఏమనగా సోనాల తహసిల్దార్ కార్యాలయము నందు డిప్యూటీ తహసిల్దార్ గారు ప్రస్తుతం లేరు కాని ఆయన చేరి గత 15 రోజుల నుండి గతంలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసి డిప్యూటేషన్ పై వెళ్లిన శ్రీ ప్రేమ్ నివాస్ మళ్ళీ వచ్చి చేరి ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. కావున ఆయన డిప్యూటేషన్ క్యాన్సిల్ అయినట్టు ఉన్న ఏదైన ప్రొసీడింగ్ కాపీ ఉంటే అట్టి కాపీ మాకు అందించగలరు.
లేని యెడల ఆయన ఎందుకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారో తెలుపగలరు.

ఇట్లు
గడప రాజన్న
S/O లచ్చన్న
R/O సోనాల
మం. సోనాల
జి. ఆదిలాబాద్.

**సోనాల, అక్టోబర్ 12 ( ప్రజాజ్యోతి ):**సోనాలలో గతంలో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేసి డిప్యూటేషన్ పై ఆదిలాబాద్ వెళ్లిన ప్రేమ్ నివాస్ మళ్లీ గత 15 రోజుల నుండి డిప్యూటీ తహసిల్దారుగా సోనాల మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. దీనికి సంబంధించి, ఈరోజు ప్రజావాణి యందు సోనాల బి ఆర్ ఎస్ నాయకుడు గడప రాజన్న ఫిర్యాదు చేయడం జరిగింది. డిప్యూటేషన్ లో ఉన్న నాయబ్ తహసిల్దార్ ప్రేమ్ నివాస్ డిప్యూటేషన్ క్యాన్సల్ ఆర్డర్ ఉంటే అట్టి ఆర్డర్ ని ఇవ్వమని, లేనియెడల ఆయన విధులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో వివరణ ఇవ్వాలని సోనాల ఎమ్మార్వో మల్లేష్ మరియు ఎంపీడీవో రత్నాకర్ రావు ని వివరణ కోరడం జరిగింది.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ రాజర్షిషా

తాగు, సాగు నీటి ఎద్దడిత లెత్తకుండా ముందస్తు ప్రణాళికలు







**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)** ఎల్ నినో వాతావరణం పరిస్థితులను అధిగమించేందుకు రైతులు అధైర్యపడ కుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం, సంబంధిత అంశాలపై సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారు లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు కీలక సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాదు గ్రామీణ మండలం యాపల్ గూడ రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులు, రైతులతో కలిసి హాజరయ్యా రు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో జలాశ యాల్లో, చెరువుల్లో నీటి మట్టాలు తగ్గే సూచనలు ఉన్నందున రైతులు అధైర్య పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటలకంటే, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఇచ్చే ఆరుతడి పంటలు, ప్రత్యామ్నాయ పంటలు (వరికి బదులుగా ఆయిల్ పామ్, పత్తి, మినుములు, పెసర్లు, వేరుశనగ, కందులు వంటి పంటలు) సాగు చేయడం శ్రేయస్కరమని స్పష్టం చేశారు. బోరుబావులు, బావుల కింద మాత్రమే ఆధారపడి ఎక్కువగా వరి సాగు చేసే రైతులు నీటిల భ్యతను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు, రుణాలు, డ్రిప్ పరికరాలను ప్రాధాన్యతా క్రమం లో సిద్ధంగా ఉంచాలని వ్యవసాయాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, వాతావరణ సలహాలకు అనుగుణంగా సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వేళలా రైతులకు అండగా ఉంటుందని, అధికారుల సూచనలు పాటిస్తూ నీటి కొరత ముప్పు నుంచి పంటలను కాపాడుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. మండలాల వారీగా నీటి లభ్యత, వాతావరణ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తామని వెల్లడించారు. అంతేకాకుండా, బిందు, తుంపర సేద్యం వంటి ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులను వినియోగించి ప్రతీ నీటి బొట్టును సమర్థవంతంగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాగు, సాగు నీటి ఎద్దడిత లెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని భరోసా కల్పించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వ్యవసాయాధికారుల సలహాలతో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించారు. జిల్లా యంత్రాంగం రైతుల వెంటే ఉంటుందని, ప్రతి రైతుకు అవసరమైన సాంకేతిక సహకారం, సలహాలు అందించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, పంచాయతీ అధికారి రమేష్, మండల అగ్రికల్చర్ అధికారి నాగేష్ రెడ్డి, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లేఖర్‌వాడిలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

**ఆరు నెలల్లో భవన నిర్మాణాలు పూర్తి చేస్తాం --**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**రైతుల పొలాలకు రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**

**ఫసల్ బీమా అమలు కోసం అక్టోబర్ 23 నుంచి పాద యాత్ర**

**ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకుంటూ, గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇందులో భాగంగా సోమవారం లేఖర్‌వాడి గ్రామపంచాయతీలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పాయల్ శంకర్ తెలిపారు. రూ.10 లక్షల వ్యయంతో వీట భవన నిర్మాణం చేపడుతున్నామని, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. రైతులు తమ పొలాలకు సులభంగా వెళ్లేందుకు, పండించిన పంటలను రవాణా చేసుకునేందుకు వీలుగా ఫీల్డ్ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానని పాయల్ శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనను అమలు చేసి రైతులకు పంటల బీమా రక్షణ కల్పించాలనే డిమాండ్‌తో అక్టోబర్ 23 నుంచి ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు పాయల్ శంకర్ ప్రకటించారు. పంట నష్టాల కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంటల బీమా ఎంతో అవసరమని ఆయన అన్నారు. తెలంగాణలో ఫసల్ బీమా అమలు చేయడం ద్వారా రైతులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. రైతులు బాగుండాలి, రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి, వ్యవసాయం లాభసాటిగా మారాలి అనేదే తన లక్ష్యమని పాయల్ శంకర్ అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ ప్రభాకర్, బింగి వెంకన్న, అశోక్ రెడ్డి, ముకుంద్, కరుణాకర్ రెడ్డి, రాందాస్, సంజు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో రోగులకు మెరుగైన వై ద్య సేవలు అందించేందు కు అవసరమైన మౌలిక సదు పాయాల అభివృద్ధి పనుల ను త్వరితగతిన పూర్తి చే యాలని ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ అధికారులను ఆదేశించారు. రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఆయన, మంజూరైన, ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రుల తర్వాత పెద్ద సంఖ్యలో రోగులు ఆదిలాబాద్ రిమ్స్‌కు వై ద్యం కోసం వస్తున్నారని ఎ మ్మెల్యే పేర్కొన్నారు. ము ఖ్యంగా ఆదిలాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతా లు, గిరిజన ప్రాంతాల ప్రజ లకు రిమ్స్ ఆసుపత్రి ప్రధాన వైద్య కేంద్రంగా ఉందని, పె రుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు.రిమ్స్‌లో రూ.50 కోట్ల వ్యయంతో ఎంసీహెచ్ భవన నిర్మాణానికి, దాదాపు రూ.11.10 కోట్ల వ్యయంతో మరుగుదొడ్ల ని ర్మాణం, అంతర్గత సీసీ రో డ్లు, ప్లంబింగ్ తదితర పను లను మంజూరు లభించిందని వెల్లడించారు. . ఆసుపత్రి లో రోగులకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన ర వాణా సౌకర్యాలు, అవసర మైన మౌలిక వసతులు కల్పించడమే ఈ పనుల ప్ర ధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పనులను వివిధ శా ఖల ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చేపట్టి,





నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశిం చారు. మున్సిపల్, పంచా యతీరాజ్, రోడ్లు భవనాల శాఖ (ఆర్‌డబి), వైద్య ఆరో గ్య శాఖలకు చెందిన ఇంజి నీరింగ్ అధికారులకు సం బంధిత పనుల బాధ్యతల ను అప్పగించి, పరస్పర స మన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.వైద్యులు, సి బ్బంది సేవలే రోగులకు ఎం తో విలువైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావించి ఆ సుపత్రికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి రోగికి మానవతా దృక్ప థంతో, అంకితభావంతో వై ద్య సేవలు అందించాలని కోరారు.రోగుల పట్ల సాను భూతితో వ్యవహరిస్తూ మె రుగైన చికిత్స అందించేందు కు వైద్యులు, నర్సింగ్ సి బ్బంది కృషి చేయాలని విజ్ఞ ప్తి చేశారు.రిమ్స్‌లో వైద్యుల నియామకాల సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మారు మూల ప్రాంతాల్లో వైద్యులు పనిచేసేలా ప్రోత్సాహకాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రి లో మరిన్ని అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.98 కోట్లతో రూపొందించిన ప్రతి పాదనలను రాష్ట్ర ప్రభుత్వా నికి పంపించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు మె రుగైన వైద్య సేవలు అందిం చాలనే లక్ష్యంతో ఈ నిధు లు అత్యంత అవసరమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రూ.98 కోట్ల ప్రతిపాదనలకు అనుమతు లు మంజూరు చేసి, అవసర మైన నిధులు విడుదల చే యాలని విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్ రిమ్స్ ను ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే సమర్థవంతమైన వైద్య కేంద్రంగా అభివృద్ధి చే సేందుకు తన వంతు కృషి కొనసాగిస్తాననిఅన్నారు.

# ఆదిలాబాద్ లో వైభవంగా బతుకమ్మ సంబురాలు



ఆడీపాడిన జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్ర తీక అయిన బతుకమ్మ సంబురాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడు కలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబా దు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల శుభా కాంక్షలు తెలిపారు. పూల ను దైవంగా భావించి పూ జించే అద్భుతమైన సంస్కృతి మన బతుకమ్మ పం డుగ సొంతమని, పట్టణాలు, గ్రామాల్లో ఈ వేడుకల ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలో కుటుంబ నిర్మాణం నుంచి ప్రతి రంగంలోనూ మహిళలదే కీలక పాత్ర అని, తల్లిగా, బిడ్డగా వారు నిర్వహించే బాధ్యతలు అమూల్యమైనవని కొనియాడారు. మహిళలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించి అడ్డుకోవాలని, పురుషులతో పాటు మహిళలను సైతం సమానంగా చూడాలని పిలుపునిచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ్ అభియాన్, అడాప్షన్, బాల్య వివాహాల నిరోధం వంటి వివిధ పథకాలకు సంబంధించిన స్టాళ్లతో అవ గాహన కల్పించడం జరు గుతుందని అన్నారు. గతే డాది లాగే ఈసారి ప్రభు త్వం తరఫున అర్హులైన మ హిళలందరికీ త్వరలోనే నూ తన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఇలాంటి సాంస్కృతిక వేడుకలను ముమ్మందు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి అతిథులు బతుకమ్మ పాటలపై ఆడారు.అనంతరం సివిల్ సర్వీస్ ఆటలకు జిల్లా నుండి ఎంపి కైన క్రీడాకారులను కలెక్టర్ శాలువాతో సత్కరించే అభి నందించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ రాజేశ్వర్, డి



ఆర్ఓ స్రవంతి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్,జిల్లా మహిళ అధికారులు మిల్కా, సునీత కుమారి, డివై ఎస్ఓ దయానంద్ రెడ్డి, ఇ తర అధికారులు, సిడిపిఓలు, అంగన్వాడిలు,ఇతర అధికారులు, సిబ్బంది, మ హిళలు, తదితరులు పాల్గొ న్నారు.

# పేదింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** ప్రతీ పేదవాడు కన్న సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్ర భుత్వం అర్హులైన పేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇ చ్చిన ఇందిరమ్మ ఇండ్ల ప ట్టాల పంపిణీ, కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను తాంసి మండల కేంద్రంతో పాటు బండల్ నాగపూర్ గ్రా మంలో సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంబంధిత చెక్కులను పంపిణీ చేసిన అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి సొంతింటి కల సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇళ్లను నిర్మిస్తూ వారి కళ్ళల్లో ఆనందం నింపుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ కొడాల నారాయణ, బండల్ నాగపూర్ సర్పంచ్ పుష్ప, హౌసింగ్ ఏఈ నజీర్, హౌసింగ్ డీఈ రమేష్, ఎంపిడి వో మోహన్ రెడ్డి, తాంసి ఎ మ్మార్వో మధుసూదన్, తలమడుగు ఎమ్మార్వో రాజేష్ మోహన్ ,మార్కెట్ కమిటీ మెంబెర్ ధనుంజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

# ఆదిలాబాద్ మున్సిపాలిటీ భవిష్యత్తులో కార్పొరేషన్

**ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మున్సిపాలిటీ భవిష్యత్తులో కార్పొరేషన్‌గా మారే అవకాశం ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఖానాపూర్‌లోయా ఏడీఎఫ్ కింద రూ. 10 లక్షలతో మంజూరైన రోడ్డు నిర్మాణ పనులకు చైర్పర్స న్ అనూషతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారం భించారు. మంజూరైన పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రయత్నం చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఆదిలాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఆదిలాబాద్ పట్టణంలో పూర్త వుతాయని, మంచి నీటి స మస్య, మురికి కాలువల నిర్మాణం, అమృత్ పథకంలో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఆదిలాబాద్ పట్టణంలో పూర్తవుతాయని, మంచినీటి సమస్య, మురికి కాలువల నిర్మాణం, తదితర పనులు కొనసాగుతు న్నాయని, నిర్మాణాలు పూర్త యితే ఆదిలాబాద్ పట్టణానికి గొప్ప అభివృద్ధి జరుగుతుందని వివరించారు.

# రిమ్స్ ఎస్ఎన్సీయూ ఘటనలో 18 మంది శిశువులు డిశ్చార్జి

**డిశ్చార్జి అయిన వారిలో మ హారాష్ట్రకు చెందిన వారు 7 మంది, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారు 11 మంది**

**శిశువుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలోని ప్రత్యేక నవజాత శి శు సంరక్షణ విభాగం (ఎస్ ఎన్ సీయూ) ఘటనకు సం బంధించి ఇప్పటివరకు 18 మంది శిశువులు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షాసో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిశ్చార్జి అయిన శిశువుల్లో మహారాష్ట్రకు చెందిన వారు ఏడుగురు, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వా రు 11 మంది ఉన్నట్లు వెల్ల డించారు.డిశ్చార్జి అయిన శిశువుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చేందుకు సంబంధిత వైద్య బృందాలు, వైద్యాధికారు లతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిశువులకు అవ సరమైన వైద్య సేవలు, ఆరో గ్య పర్యవేక్షణ, తదుపరి ఫాలోఅప్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతని స్తూ, వైద్య బృందాల ద్వారా వారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులను ఆదే శించారు సోమవారం ఐటీడీ ఏ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల విన తులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికా రులకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూ చించారు.గాదిగూడ మండ లం లొద్దిగూడ గ్రామానికి చెందిన కొడప కన్ను తనకి బావి, గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కల్పించాలని, సిరికొండ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన కోసే రావు తనకి ఏదైనా గురుకులంలో ఉద్యోగం కల్పించాలని, గుడిహత్నూరు మండలం సోయంగూడ గ్రామానికి చెందిన చంపత్రావు తనకి విద్యుత్ కనెక్షన్ బోర్వెల్ ఇప్పించాలని, ఇచ్చోడ మండలం దుబార్ పేట్ గ్రామానికి చెందిన కాత్లె సంధ్య తనకి ఏదైనా ఫార్మసిస్ట్ ఉద్యోగం ఇప్పించాలని కొరుతు దరఖాస్తు అందజేశా రు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల లబ్ధి, వ్యవ సాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారం తదితర అంశాల పై తమ వినతిపత్రాలను స మర్పించారు.ప్రతి దరఖా స్తును సంబంధిత శాఖ అధి కారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరి ష్కరించాలని ప్రాజెక్టు అధి కారి మంద మకరందు ఆదే శించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుడిహత్నూర్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

**రైతులతో కలిసి తహసీల్దార్ కవిత రెడ్డి కి వినతిపత్రం**

**గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు**



**గుడిహత్నూర్, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)** గుడిహత్నూర్ మండలంలో తక్కువ వర్ష పాతం కారణంగా ఇబ్బందు లు ఎదుర్కొం టున్న రైతుల ను ఆదుకోవాలని, మండలా న్ని కరువు ప్రాంతంగా ప్రకటించి నష్ట పోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని కోరుతూ గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి తహ సీల్దార్ కవిత రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మోహితే మారుతి, అధికార ప్రతినిధి ఆదే జైపాల్, ప్రధాన కార్యద ర్శి కాగ్నే రాంకిషన్, మండల మైనార్టీ అధ్యక్షులు సమీర్ ఖాన్, మాజీ ఎంపీపీ జ్ఞానోబ, మండల కార్యదర్శి రాథో డ్ రమేష్, తోపాటు మండల రైతులు రాథోడ్ కైలాస్, నారాయణ, ముండే దిగంబర్, జాదవ్ పురుషోత్తం, చవాన్ బలిరామ్, ముండే విష్ణు కాంత్, సత్యవాన్,హనుమత్ రావు,రాము, మాణిక్ రావు, బాలేరావు,లందాడేరాం కిషన్, జాదవ్ రవీందర్, మలసబ్, తొడసం రాహుల్,కి నకరాము తదితరులు పాల్గొన్నారు.

